www.manaveluguepaper.in

# మన వెలుగు

తెలుగు దినపత్రిక ప్రతి అక్షరం జనం కోసం

www.manaveluguepaper.in

సంపుటి:1 సంచిక:221 సోమవారం 13-4-2026 పేజీలు:4 వేల:3

**బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం**



3లో..




manaveluguepaper.in GSTIN: 36AZCPN8662J2ZU www.manaveluguepaper.in

# తెలంగాణలో అర్బన్ నక్సల్స్ అంటూ ఎవరూ లేరు!

మిగిలిన వారంతా లొంగిపోయారన్నారు. మావోయిస్టు సానుభూతిపరులు ఉంటే ఉండవచ్చని అన్నారు. ఆ ఐదుగురు కూడా తెలంగాణకు చెందినవారైనా తెలంగాణలో లేరని, ఇతర రాష్ట్రాల్లో ఉన్నారని తెలిపారు. గణపతి ఎప్పుడు లొంగిపోతాడో తనకు తెలియదన్నారు. తెలంగాణ మావోయిస్టులు లేని రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాష్ట్రంలో అర్బన్ నక్సలైట్లు ఉన్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. తెలంగాణలో అర్బన్ నక్సలైట్లు లేరని, ఎవ్వరూ అనుమానించాల్సిన అవసరం లేదని చెప్పారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి..

4,89,123 మంది విద్యార్థులు హాజరు కాగా.. 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికల్లో ఉత్తీర్ణత శాతం 74.4 కాగా.. బాలురు ఉత్తీర్ణత శాతం 57.69గా ఉంది. ద్వితీయ ఇంటర్ పరీక్షలకు మొత్తంగా 5,07,948 మంది విద్యార్థులు హాజరు కాగా.. 3,58,490 మంది (70.34శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలికల ఉత్తీర్ణత శాతం 78.65గా ఉండగా.. బాలుర ఉత్తీర్ణత 62.50 శాతంగా నమోదైంది.ప్రథమ ఇంటర్‌లో 66.20 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. జనరల్‌లో 66.94% మంది, ఒకేషనల్‌లో 59.30% మంది ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ ఇంటర్‌లో 75.34శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. జనరల్‌లో 75.61%, ఒకేషనల్‌లో 72.71%గా ఉంది.ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం బాగానే ఉంది. బీసీ వెల్ఫేర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 86శాతం (జనరల్) ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్‌లో 96శాతంగా ఉంది. ద్వితీయ ఇంటర్‌లో (జనరల్) 90శాతం నమోదు కాగా.. ఒకేషనల్‌లో 98శాతంగా ఉంది.కేజీబీవీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 72శాతం, ఒకేషనల్‌లో 86శాతం ఉత్తీర్ణత కాగా.. సెకండ్ ఇయర్‌లో 82శాతం, ఒకేషనల్‌లో 94శాతంగా ఉంది.ప్రైవేటు అన్ ఎయిడెడ్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో (జనరల్) 77శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్‌లో 65శాతంగా ఉంది. ద్వితీయ ఇంటర్‌లో 71శాతం (రెగ్యులర్) ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్‌లో 51శాతంగా ఉంది. సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్‌లో ఉత్తీర్ణత శాతం 77.66 కాగా.. ద్వితీయ ఇంటర్‌లో 86.79శాతంగా ఉంది. పెరిగిన ఉత్తీర్ణత శాతం.. గత ఐదేళ్ల లెక్కలు ఇలా..సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ని కూడా ఇంటర్ బోర్డు ప్రకటించింది. సప్లిమెంటరీ పరీక్షలను త్వరలోనే నిర్వహించనున్నట్లు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా వెల్లడించారు. ఉత్తీర్ణత కాని విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులతో కలిసి తదుపరి విద్యను కొనసాగించేందుకు వీలుగా నెల రోజుల్లోనే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇంటర్ పరీక్షల రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఏప్రిల్ 13 నుంచి 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లింపునకు ఏప్రిల్ 13 నుంచి 20 వరకు అవకాశం ఇచ్చారు.మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతాయి. రెండు సెషన్లలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు.ఇంటర్ అడ్వాన్స్‌డ్ ప్రాక్టికల్ పరీక్షలు మే 22న ప్రారంభమవుతాయి. ఇవీ రెండు సెషన్లలో నిర్వహిస్తారు.

మే 13 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రథమ ఇంటర్‌లో 66.20శాతం, ద్వితీయ ఇంటర్‌లో 70.58 శాతం ఉత్తీర్ణత నమోదైన విషయం తెలిసిందే. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని వారు రెగ్యులర్ విద్యార్థులతో కలిసి తదుపరి విద్యను కొనసాగించేందుకు వీలుగా త్వరగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఫలితాలు ప్రకటించిన కొద్ది గంటల వ్యవధిలోనే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు టైం టేబుల్‌ని సైతం విడుదల చేసింది. రీ-కౌంటింగ్, రీ-వెరిఫికేషన్‌కు ఏప్రిల్ 13 నుంచి 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని బోర్డు తెలిపింది. అలాగే, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఈ నెల 20 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొంది.మే 13 నుంచి 21వ తేదీ వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు; మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు.మరోవైపు, మే 22 (శుక్రవారం) నుంచి మే 25 (సోమవారం) వరకు ప్రాక్టికల్ పరీక్షలను కూడా రెండు సెషన్లలో నిర్వహిస్తామని బోర్డు పేర్కొంది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండో సెషన్ ఉంటుందని తెలిపింది. మే 26న ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షతో పాటు ఎథిక్స్ అండ్ హ్యూమన్‌వాల్యూస్ పరీక్ష (అర్హులైన విద్యార్థులకు మాత్రమే) ఉంటుందని, 28న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నట్లు టైం టేబుల్‌లో పేర్కొంది.

## హుజూర్‌నగర్,కోదాడ నియోజకవర్గాల్లో ఎత్తిపోతలను త్వరగా పూర్తి చేయాలి

పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న లిఫ్ట్ పథకాలను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.4,460 ఎకరాలు సేద్యంలోకి రానున్నరెడ్లకుంట ఎత్తిపోతల పథకం 5,000 ఎకరాలకు సాగునీరు అందించనున్న రాజీవ్ శాంతినగర్ లోని రాజీవ్ ఎత్తిపోతల పథకంతో పాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నడిగూడెంలో3,500 ఎకరాలకు నిరందించేందుకు గాను చేపట్టిన ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ ఎత్తిపోతల పథకాలన్నింటికీ ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలు సమయానికి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు . హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నమన్నారు.ఈ భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్‌డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు దగ్గుమందు వినియోగం వద్దు

చేయరాదని ప్రతిపాదిస్తున్నారు.అయిదేళ్లలోపు పిల్లలకు కూడా అత్యంత జాగ్రత్తగా, క్లినికల్ మదింపు చేయకుండా వీటిని సిఫారసు చేయరాదు. దగ్గు నివారణకు ఉపయోగపడే లిక్విడ్ ఓరల్ ఫార్ములేషన్స్‌లో డైఇథిలీన్ గ్లైకాల్(డీఈజీ), ఇథిలీన్ గ్లైకాల్(ఈజీ) వంటి హానికర పారిశ్రామిక రసాయనాలు ఉన్నట్లు తేలడంతో, సిరప్‌ల తయారీలో నిబంధనలను కఠినతరం చేసే దిశగా ఐపీసీ అడుగులేస్తోంది.ఫార్మా కంపెనీల బాధ్యత ఇదీ..దగ్గుమందుల్లో మలినాలు రాకుండా తయారీదార్లు ఫార్మాకోపియల్ గ్రేడ్ సాల్వెంట్లనే వినియోగించాలి. రిజిస్టర్డ్ లేబొరేటరీల్లో ముడిపదార్థాలు, తుది ఉత్పత్తులను బ్యాచ్‌ల వారీగా పరీక్షలు జరిపి, సవివర రికార్డులను నిర్వహించాలి. ఇండియన్ డ్రగ్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ వంటి పరిశ్రమ సంఘాలు ఈ ముసాయిదాను సమీక్షించి, తమ స్పందన తెలుపుతాయి. దగ్గుమందుగా వినియోగిస్తున్న సిరప్‌ల వల్ల చిన్న పిల్లల్లో పరిమిత థెరప్యూటిక్ ప్రయోజనమే ఉంటుందని నిపుణులు అంటున్నారు. దగ్గు అనేది ఒక సహజమైన రక్షణ ప్రతిచర్య అని.. ఈ లక్షణాలను అణచివేయడం కంటే, అందుకు కారణాలపై దృష్టిసారించడం మంచిదని వైద్యులు అంటున్నారు. సిరప్‌లకు బదులుగా హైడ్రేషన్, సెలైన్ డ్రాప్స్, తేనె (ఏడాది వయసుపైన పిల్లలకు) వంటివి సిఫారసు చేయొచ్చని అంటున్నారు.

# అమెరికా ఇరాన్ చర్చలు విఫలం



అందించిందని చెప్పారు. అయినప్పటికీ.. అమెరికన్లు తమ నమ్మకాన్ని పొందలేకపోయారని 'ఎక్స్' వేదికగా తెలిపారు. అగ్రరాజ్యంతో చర్చలకు ఇరాన్ తరఫున ఘాలిబఫ్‌తోపాటు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నాయకత్వం వహించిన విషయం తెలిసిందే."యుద్ధం ముగింపు విషయంలో మాకు సదుద్దేశం, సంకల్పం ఉన్నాయని చర్చలకు ముందే చెప్పాం. కానీ.. గత రెండు యుద్ధాల అనుభవం కారణంగా మాకు అవతలి పక్షంపై నమ్మకం లేకుండా పోయింది. చర్చల సమయంలో మా ప్రతినిధులు దూరదృష్టితో కూడిన కొన్ని ప్రతిపాదనలు చేశారు. కానీ.. మా నమ్మకాన్ని చూరగొనడంలో అమెరికా విఫలమైంది. ఇరాన్ ఆలోచన విధానాన్ని, సూత్రాలను బాగా అర్థం చేసుకుంది. ఇప్పుడు మా విశ్వాసాన్ని గెలుచుకోగలదా? లేదా? అనేది ఆ దేశం చేతుల్లో ఉంది.ఇరాన్ అంటే 9 కోట్లమంది ప్రజల సముదాయం. సుప్రీం లీడర్ పిలుపును అనుసరించి.. వారంతా వీధుల్లోకి వచ్చారు. మా ప్రజల హక్కుల సాధనకు సైనిక పోరాటంతోపాటు దౌత్యం కూడా ఓ మార్గమని భావిస్తున్నాం. అదేవిధంగా 40 రోజుల యుద్ధంలో సాధించిన విజయాలను సుస్థిరం చేసుకునే దిశగా మా ప్రయత్నాలను విరమించుకోం" అని ఘాలిబఫ్ అన్నారు.పాకిస్థాన్ వేదికగా ఇరాన్- అమెరికాల మధ్య నిర్వహించిన శాంతి చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. ఇరాన్ తమ షరతులు అంగీకరించని కారణంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. అయితే, అమెరికా అర్థం లేని డిమాండ్లు చేసిందని ఇరాన్ ఆరోపించింది.

ఒప్పందానికి అనుకూలంగా తాము షరతలు విధించామని.. కానీ వాటిని ఇరాన్ ప్రతినిధులు అంగీకరించలేదని వాన్స్ పేర్కొన్నారు. చర్చల్లో తాము చాలా సానుకూలంగా వ్యవహరించామన్నారు. సద్భావనతో ఇక్కడికి వచ్చి.. ఒక ఒప్పందం చేసుకునేందుకు తమ వంతు ప్రయత్నం చేశామన్నారు. కానీ, దురదృష్టవశాత్తు ఎలాంటి పురోగతి సాధించలేకపోయామన్నారు. ఇది అమెరికా కంటే.. ఇరాన్‌కే దురదృష్టకర వార్తగా పేర్కొన్నారు. ఎలాంటి ఒప్పందం కుదరకుండానే తాము.. అమెరికాకు తిరిగి వెళ్లిపోతున్నట్లు వెల్లడించారు.భవిష్యత్తులో ఇరాన్ తన అణ్వాయుధాలను సమకూర్చుకోవడానికి గానీ.. దాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించకుండా ఉంటామనే స్పష్టమైన హామీని అమెరికా కోరుతోందని వాన్స్ అన్నారు. అయితే, ఇందుకు ఇరాన్ నిరాకరించిందన్నారు. ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ.. తమ ప్రతిపాదనపై స్పందించేందుకు ఇరాన్‌కు ఇంకా సమయం ఇవ్వనున్నట్లు వాన్స్ సూచించారు. పాక్‌లో చర్చల నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తాము నిరంతరం ఫోన్‌లో మాట్లాడుతూనే ఉన్నామని పేర్కొన్నారు. విదేశాంగమంత్రి మార్కో రూబియా, రక్షణ మంత్రి పీట్‌హెగ్సెత్, ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్‌లతో కూడా నిరంతరం టచ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశం అనంతరం వాన్స్ నేతృత్వంలోని యూఎస్ ప్రతినిధుల బృందం పాక్‌ను వీడింది.అమెరికాతో శాంతి చర్చలు విఫలమవడంపై ఇరాన్ స్పందించింది. హర్మూజ్ జలసంధి, ఇరాన్ అణు హక్కులు వంటి కీలక అంశాలపై ప్రతిష్ఠంభన కారణంగానే ఇవి విఫలమయ్యాయని ఆ దేశ మీడియా పేర్కొంది.

**అమెరికా వల్లే చర్చలు విఫలం**

యుద్ధం ముగింపునకు సంబంధించి అమెరికాతో చర్చలు విఫలం కావడానికి ఆ దేశమే కారణమని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్ ఆరోపించారు. 21 గంటల పాటు జరిగిన చర్చల సందర్భంగా తమ ప్రతినిధి బృందం సానుకూల ప్రతిపాదనలు

**యుద్ధంతో సాధించలేనివన్నీ అమెరికా డిమాండ్ చేసింది: ఇరాన్**

అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ తమ షరతులు అంగీకరించని కారణంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అయితే, అమెరికా చేసిన.. అర్థం లేని డిమాండ్లే ఈ చర్చలు విఫలమవడానికి కారణమని ఇరాన్ ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని వాటిని వారు ప్రస్తావించారని పేర్కొంది.ప్రజల జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం.. తమ ప్రతినిధి బృందం 21గంటల పాటు చర్చలు జరిపిందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. ఒప్పందం చేసుకునేందుకు.. ఇరాన్ ప్రతినిధులు అన్నిరకాలుగా చొరవ తీసుకున్నట్లు తెలిపింది. కానీ, యూఎస్ అర్థంలేని డిమాండ్లు చర్చల విఫలానికి కారణమయ్యాయని ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని వాటిని అమెరికా చర్చల్లో ప్రతిపాదించిందని ఘనాలోని ఇరాన్ రాయబార కార్యాలయం పేర్కొంది. తాము వాటన్నింటినీ గట్టిగా తిరస్కరించినట్లు తెలిపింది. హర్మూజ్ జలసంధి మూసే ఉంటుందని స్పష్టం చేసింది. దీంతో చేసేది లేక.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వట్టి చేతులతో వెళ్లిపోయారని వ్యాఖ్యానించింది. పరువు నిలుపుకోవడానికి వారికి మరో మార్గం ఏదీ మిగల్లేదని ఎద్దేవా చేసింది.ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. కానీ, రెండు కీలక విషయాలాపై విభేదాలు రావడంతో ఒప్పందం కుదరలేదన్నారు. ఆ రెండు విషయాలు ఏంటనేది ఆయన స్పష్టం చేయలేదు. అయితే, హర్మూజ్ జలసంధి, ఇరాన్ అణుహక్కులపై నెలకొన్న ప్రతిష్ఠంభన కారణంగానే ఇవి విఫలమైనట్లు ఆ దేశ మీడియా పేర్కొంది.

## నాడు మమ్మల్ని భయపెట్టిన వారే నేడు మనుగడ కోసం పోరాడుతున్నారు

**టెల్అవీవ్** :ఇరాన్-అమెరికా మధ్య చర్చలు విఫలమవడంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. ఇరాన్‌లోని అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలను అణచివేయడానికి చేస్తున్న పోరాటంలో తాము విజయం సాధించామన్నారు. గాజాలోని హమాస్, లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, సిరియాలోని అసద్ ప్రభుత్వం, ఇరాక్‌లోని సాయుధ ముఠాలు, యెమెన్‌లోని హూతీల రూపంలో ఇరాన్ తమను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు ప్రయత్నించిందని పేర్కొన్నారు. కానీ అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఏకమై ఇరాన్ సేనలకు ఊపిరి ఆడకుండా చేస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్‌ను సర్వనాశనం చేస్తామని నాడు బెదిరించిన ఇరాన్ పాలకులు నేడు భయంతో మనుగడ కోసం పోరాడుతున్నారని అన్నారు. ఈ యుద్ధంలో తాము ఇప్పటికే చారిత్రాత్మక విజయాలు సాధించినప్పటికీ.. ఈ పోరాటం ఇంకా ముగిసిపోలేదని నెతన్యాహు అన్నారు. భవిష్యత్తులో ఆ దేశంపై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందన్నారు. ఇరాన్ నిర్వహిస్తోన్న అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిర్మూలించి.. ఇంకెప్పుడూ అణ్వాయుధాలు తయారు చేయకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

## త్వరలో ఆపరేషన్ హర్మూజ్

ద్వారా, ఇరాన్ ఆర్థిక వనరులను, వారికున్న ప్రధాన బలాన్ని పూర్తిగా దెబ్బతీయాలని ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ జలాల్లో ఇరాన్‌కు సుంకం చెల్లించిన ప్రతి నౌకను వెంబడించి అడ్డుకోవాలని తమ నౌకాదళానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. అవసరమైతే వాటిని నిలిపివేయాలని యూఎస్ నేవీని ఆదేశించినట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' పోస్ట్‌లో పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన టోల్ చెల్లించే ఎవరికీ సముద్రాలపై సురక్షితమైన ప్రయాణం ఉండబోదని ట్రంప్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ఇరాన్ మాట ఇచ్చింది

హర్మూజ్ జలసంధిని తెరుస్తామని మాటిచ్చిన ఇరాన్, ఉద్దేశపూర్వకంగానే ఆ మాట తప్పిందని డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఇరాన్ చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇరాన్ ప్రతిష్ఠ ఇప్పటికే మంటగలిసిందని, అంతర్జాతీయ చట్టాలను వారు ఉల్లంఘిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఆ అంతర్జాతీయ జలమార్గాన్ని అత్యంత వేగంగా తెరవాలని వార్నింగ్ ఇచ్చారు. సరైన సమయంలో ఇరాన్ పని పట్టడానికి అమెరికా సిద్ధంగా ఉందని ట్రంప్ హెచ్చరించారు.

శాంతి చర్చలు విఫలం కావడానికి ఇరాన్ అణు ఆశయాలే ప్రధాన కారణం

ఈ యుద్ధాన్ని ముగించేందుకు చేసిన శాంతి చర్చలు విఫలం కావడానికి ఇరాన్ అణు ఆశయాలే ప్రధాన కారణమని ట్రంప్ మండిపడ్డారు. ఇస్లామాబాద్ చర్చల్లో అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదిరినా అణు కార్యక్రమాన్ని విడిచిపెట్టేందుకు ఇరాన్ సిద్ధంగా లేకపోవడం వల్లే ఒప్పందం కుదరలేదని ట్రంప్ వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరాన్ చేతికి అణ్వాయుధాలు చిక్కనివ్వనని ట్రంప్ తేల్చిచెప్పారు. ప్రమాదకరమైన వ్యక్తుల చేతుల్లో అణుశక్తి ఉండటానికి అంగీకరించలేమన్నారు.

పాకిస్థాన్ నాయకత్వంపై ట్రంప్ ప్రశంసలు

ఇదే ప్రకటనలో పాకిస్థాన్ నాయకత్వంపై ట్రంప్ ప్రశంసలు కురిపించడం గమనార్హం. ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు సాధ్యపడేలా చేసిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ నాయకత్వాన్ని ట్రంప్ కొనియాడారు. గతంలో భారత్-పాకిస్థాన్ మధ్య జరగాల్సిన ఒక భయంకరమైన యుద్ధాన్ని తాను ఆపానని, దాదాపు 3 నుంచి 5 కోట్ల మంది ప్రాణాలను కాపాడినందుకు పాక్ నేతలు తనకు పదే పదే కృతజ్ఞతలు చెబుతున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. అంతకుముందు ఇరాన్ నౌకలను దిగ్బంధించే అవకాశం ఉన్నట్లు చెబుతున్న ఓ మీడియా కథనాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఫలితంగా ఇరాన్‌పై తదుపరి ప్రణాళికల గురించి ట్రంప్ పరోక్షంగా హింట్ ఇచ్చారా అని అంతర్జాతీయ మీడియా అనుమానం వ్యక్తం చేస్తోంది. ట్రంప్ షేర్ చేసిన వార్తా కథనం ప్రకారం 'ఇరాన్ అమెరికా డిమాండ్లకు లొంగకపోతే అధ్యక్షుడి వద్ద ఉన్న అస్త్రం నౌకాదళంతో దిగ్బంధనం చేయడమే. ఇరాన్ నౌకలను ఉన్న ప్రదేశం నుంచి కదలనీయకుండా చేయడం వల్ల చమురు ఎగుమతులపై ఆధారపడిన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పతనమవుతుంది. టెహ్రాన్ నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దాని మిత్ర దేశాలైన చైనా, భారత్‌పైనా ఈ ప్రభావం పడుతుంది.

## ఆశా భోంస్లే ఇకలేరు

మంచి గుర్తింపు దక్కింది. 'దమ్ మారో దమ్', 'చురా లియా హై తుమ్నే జో దిల్ కో' తదితర పాటలు సంచలనం సృష్టించాయి. ఇప్పటివరకు 1000కి పైగా బాలీవుడ్ చిత్రాల్లో ఆమె పాటలు పాడారు. చిత్ర పరిశ్రమకు చేసిన ఎనలేని కృషికిగానూ పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, మహారాష్ట్ర భూషణ్, బంగా బిభూషన్ అవార్డులు ఆమెను వరించాయి.

**ఏ కష్టానికి కుంగిపోని 'ఆశ'..!**

తీరాన్ని అలలు తాకినట్లు ఆమె జీవితాన్ని కష్టాలు వెన్నంటాయి.. టీనేజ్‌లోనే ప్రేమ వివాహం.. గర్భిణిగా ఉన్న సమయంలో భర్త దూరం కావడంతో.. ఒక దశలో ఆత్మహత్యకు యత్నించినా.. ఆమె గానామృతాన్ని ఆస్వాదించే అదృష్టం ప్రపంచానికి ఉండటంతో మృత్యువును తప్పించుకొన్నారు. 'దమ్ మారో దమ్' అంటూ పాడి సంగీతాభిమానులను ఓలలాడించారు. 14 భాషల్లో వేలాది పాటలతో భారత చిత్రపరిశ్రమను అలరించారు. ఆమే ఆశా భోంస్లే..!

**చిన్నప్పటి నుంచే..**

ఆశా మహారాష్ట్రలోని సాంగ్లీలో కళాకారుల కుటుంబంలో 1933 సెప్టెంబర్ 8న జన్మించారు. ఆమె తండ్రి దీననాథ్ మంగేష్కర్ థియేటర్ ఆర్టిస్ట్. అక్క లతా మంగేష్కర్. ఉమా, మీనా అక్కాచెల్లెళ్లు, హృదయనాథ్ సోదరుడు. ఆశా 9 ఏళ్ల వయస్సులోనే తండ్రిని కోల్పోయింది. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు అక్క లతా మంగేష్కర్‌తో కలిసి పాటలు పాడింది. క్లాసికల్, గజల్స్, రొమాంటిక్ ఇలా అన్ని రకాల పాటలను అలవోకగా పాడగలగడం ఆమెకు దేవుడిచ్చిన వరం. 16 ఏళ్ల వయసులో ఆమె తన అక్క లతా మంగేష్కర్ పీఏ 31 ఏళ్ల గణపత్‌రావ్ భోంస్లేను ప్రేమ వివాహం చేసుకొన్నారు. దీనిని లతా తీవ్రంగా వ్యతిరేకించారు. అక్కా చెల్లెళ్ల సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కానీ, ఆశాకు తొలి బిడ్డ పుట్టాక పుట్టింటి వారు ఆమె వివాహాన్ని ఆమోదించారు. కానీ, గణపత్‌కు మాత్రం ఆశా పుట్టింటి వారితో.. ముఖ్యంగా లతా మంగేష్కర్‌తో సంబంధాలు నెరపడం ఏమాత్రం ఇష్టం లేదు. దీంతో ఆశాను డబ్బు కోసం వేధించడం మొదలుపెట్టారు. మరోవైపు గణపత్‌రావ్ కుటుంబం గాయనిని ఇంటి కోడలుగా ఆమోదించలేదు. తన చిన్నకుమారుడు ఆనంద్‌ను కనబోయే ముందు అత్తగారి కుటుంబీకులు ఆశాను ఇంటి నుంచి వెళ్లిపొమ్మని చెప్పారు. మరోవైపు భర్త హింసాత్మక ప్రవృత్తితో ఆశా చాలా ఇబ్బందులు పడ్డారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులతో కమిటీ

అమలు, రెగ్యులర్ ప్రమోషన్స్, రిక్రూట్మెంట్స్, ఆర్టిజన్ సమస్యలపై విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది.కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు, కో కన్వీనర్ బీసీ రెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, సదానందం, స్వామి, రమేష్, అశోక్, సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, దయానంద్, శివశంకర్, జనప్రియ, మల్లయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచన



డీలిమిటేషన్‌తో తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 179కి, పార్లమెంట్ స్థానాలు 28కి పెరుగుతాయి. ఇతర రాష్ట్రాల పార్టీలు వస్తానంటే కాదనలేం. గతంలో మేం కూడా మహారాష్ట్రకు వెళ్లాం కదా. రాజకీయాల్లో డబ్బు ప్రాధాన్యత విపరీతంగా పెరిగింది. మేధావులు అనుకున్నవాళ్లు ఇప్పుడు మాట్లాడటం లేదు. నలుగురు సీఎంలు చరిత్రలో నిలిచిపోయేలా పాలించారు. వారే ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్" అని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అంతా అవినీతిమయం**

రాష్ట్రంలో 'దోచుకో.. దాచుకో' ప్రభుత్వం నడుస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలంతా అదే పని మీద ఉన్నారని విమర్శించారు. మంచిర్యాల జిల్లాలో పర్యటించిన ఆయన.. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన క్యాతనపల్లి పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినప్పటికీ.. బీఆర్ఎస్-సీపీఐ కూటమి తరఫున గెలిచి కౌన్సిలర్లు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అటకెక్కించిందని ధ్వజమెత్తారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరిట.. సింగరేణి సంపదను దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రతి పథకంలో స్వయంగా మంత్రుల నుంచి మొదలుకొని ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ అవినీతికి పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన 'దాచుకో-దోచుకో-దాచుకో' పథకం సింగరేణిలోనూ నడుస్తోంది.రేవంత్ రెడ్డి అంత చండాలపు ముఖ్యమంత్రి భారతదేశంలో ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి అంత దారుణంగా, భారీ ఎత్తున దోచుకుంటున్న ముఖ్యమంత్రి కూడా దేశంలో ఇంకా ఎవరూ లేరు. మళ్ళీ తెలంగాణ రాష్ట్రం బాగుపడాలి అంటే, తెలంగాణ రైతుల ముఖంలో చిరునవ్వులు రావాలి అంటే, సింగరేణి కార్మికులకు లాభం జరగాలి అంటే కేసీఆర్ తిరిగి రావాల్సిందే. తెలంగాణలో ప్రజాస్వామ్యం బతకాలి అంటే కేసీఆర్ తిరిగి రావాల్సిందే.కాంగ్రెస్ పార్టీతో బీజేపీ కూడా వంత పాడుతూ సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవడం లేదు. వేల కోట్ల రూపాయల దోపిడీ జరుగుతున్నా 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం కనీసం ఉలుకూ పలుకూ లేకుండా మౌనంగా ఉన్నది. వేల కోట్ల దోపిడీ పైన సీబీఐ ఎంక్వైరీ వేయమంటే పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్, బిజెపి చీకటి దోస్తులుగా మారి ఒకరినొకరు కాపాడుకుంటున్నారు. ముఖ్యమంత్రి బావమరిది సింగరేణిలో టెండర్లు వేస్తుంటే ఇక్కడే వసూళ్లు అవుతున్నాయి, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పైగా కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ పథకంలో కూడా సృజన్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టు ఇచ్చింది. అందుకే రాష్ట్రంలో ఇచ్చిపుచ్చుకునే విధంగా బిజెపి, కాంగ్రెస్ లు కలిసి నడుస్తున్నాయి. అందుకోసమే ఒకరి దోపిడీ ఒకరు బయటపడకుండా బ్రహ్మాండంగా కాంగ్రెస్, బిజెపి పార్టీలు పరస్పరం కాపాడుకుంటున్నాయి. ప్రధానమంత్రి ఢిల్లీకెంచి వచ్చి రాష్ట్రంలో 'ఆర్ఆర్' టాక్స్ వసూలు చేస్తున్నారు, బిల్డర్ల దగ్గర, కాంట్రాక్టర్ల దగ్గర దోపిడీ చేస్తున్నారు అని విమర్శించారు. కానీ రాహుల్-రేవంత్ టాక్స్ పైన ఇప్పటిదాకా విచారణకు ప్రధానమంత్రి ఎందుకు ఆదేశించలేదు? హోం మంత్రి అమిత్ షా వచ్చి తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా మారింది, అడ్డగోలుగా కుంభకోణాలు చేస్తుంది అన్నారు. కానీ దొంగలను పట్టుకోవాల్సిన కేంద్ర హోంశాఖ మంత్రి ఒక్క విచారణకు కూడా ఆదేశం ఇవ్వలేదు. అందుకే కాంగ్రెస్, బిజేపిలు ఒకరి దొంగతనం బయటపడకుండా ఇంకొకరు కాపాడుకుంటూ వస్తున్నారు.ఎన్ని ప్రలోభాలకు, ఎన్ని అక్రమ కేసులకు, వేధింపులకు గురి చేసినా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన ప్రజలకి, మా పార్టీ కౌన్సిలర్లకి, కార్యకర్తలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. పొత్తు ధర్మాన్ని పాటించి మాతో నడిచిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కౌన్సిలర్లకు, జిల్లా నాయకత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు.రాష్ట్రంలో నీచమైన, నికృష్టమైన రాజకీయం కొనసాగుతున్నది. క్యాతనపల్లిలో 22 స్థానాలకు 14 స్థానాలు గెలిస్తే కూడా కాంగ్రెస్ పార్టీ అనేక అరాచకాలకు పాల్పడింది. క్యాతనపల్లిలో ప్రజలు తిరస్కరించిన మంత్రి వివేక్ అహం దెబ్బతినడంతో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ రాజ్యాన్ని తలపించేలా క్యాతనపల్లిలో సైనిక కవాతు నిర్వహించి మరి కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురి చేశారు. 1000 మంది పోలీసులతో మాజీ ఎమ్మెల్యే సుమన్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారిని ఇబ్బందులకు గురి చేశారు.ఎన్ని కేసులు పెట్టినా, దౌర్జన్యాలు చేసినా, రాళ్లు వేసినా, కౌన్సిలర్లను ఎత్తుకుపోయే ప్రయత్నం చేసినా చివరికి లక్షల రూపాయల బ్లాంక్ చెక్కులు రాసిచ్చినా కాంగ్రెస్ పార్టీ ముఖాన కొట్టిన మన కౌన్సిలర్లందరికీ హృదయపూర్వకంగా నమస్కారాలు తెలియజేస్తున్నాను. మాజీ ఎమ్మెల్యే సుమన్ క్యాతనపల్లిలో ఉంటే తమ ఆటలు సాగవని అక్రమంగా అరెస్ట్ చేసి ఆసిఫాబాద్, మంచిర్యాల సబ్ జైలు కాకుండా అదిలాబాద్ జిల్లా జైల్లో పెట్టారు. కనీసం మాజీ ఎమ్మెల్యే అన్న గౌరవం ఇయ్యకుండా తీవ్ర ఇబ్బందులకు జైల్లో గురి చేశారు.

మంత్రి వివేక్ క్యాతనపల్లి కావాలని సుమన్ ని అడుక్కుని ఉంటే ఇచ్చేసేవాడు. కానీ జైలుకు పంపి ఇబ్బందులకు గురి చేశాడు. నేను జైలులో సుమన్ని కలిసేందుకు పోతే, 'నేను ఇక్కడ సంవత్సరం అయినా ఉంటా కానీ మన కౌన్సిలర్లకు ధైర్యం చెప్పండి' అన్నాడు. 'కాంగ్రెస్ ఆటలను అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, ప్రజా తీర్పుని గౌరవించేలా కార్యకర్తలకు పోరాటం చేసేందుకు ధైర్యం నింపండి' అని కోరిండు 100 రోజుల్లో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు దాటినా ఒక్క హామీ అమలు చేయలేదు. రైతుల నుంచి ఆడబిడ్డల దాకా, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అందరికీ తీవ్రమైన మోసానికి కాంగ్రెస్ పార్టీ గురి చేసింది. 'మూడు నెలల్లో పిల్లలు పుడతారా' అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, 30 నెలలు అయింది ఎందుకు గ్యారెంటీలు అమలు చేయలేదో అని మనం అడగాలి.కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి 'దాచుకో-దోచుకో' అన్న పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా నడిపిస్తున్నారని అన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా

అల్లూరి సీతారామరాజు జిల్లా :అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో విషాదం చోటు చేసుకుంది. పన్నెడా గ్రామానికి చెందిన ఐదుగురు బాలురు మత్స్యగెడ్డలో ఈత కొట్టేందుకు వెళ్లారు. వీరిలో నలుగురు ప్రమాదవశాత్తు మునిగిపోగా.. మరొకరు బయటకు వచ్చి సహాయం కోసం కేకలు వేశారు. సమీపంలోని మత్స్యకారులు తక్షణమే స్పందించి.. ఒకరిని కాపాడగలిగారు. మిగిలిన ముగ్గురూ మృతి చెందారు. మృతులను హర్షిత్ (12), ప్రదీప్ (11), పాంగి బబులు (10)గా గుర్తించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక

హైదరాబాద్(జనంసాక్షి): మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో బిల్లుకు మద్దతివ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించే పార్టీలకు మహిళలు బుద్ధి చెబుతారన్నారు. మహిళలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు దశాబ్దాల నాటి కల అని, మహిళా రిజర్వేషన్ బిల్లుతో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చరిత్రాత్మకమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు మద్దతివ్వాలని బండి పిలుపునిచ్చారు.

# ఇంటర్ ఫలితాల్లో స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజీ విద్యార్థుల సంచలన విజయం

**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజీ విద్యార్థులు నేడు విడుదలైన ఇంటర్ ఫలితాల్లో విజయ పరంపరను కొనసాగిస్తూ అత్యద్భుత ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులతో విజయ ధ్వజాన్ని ఎగురవేశారు.

ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల సాధనే లక్ష్యంగా స్థాపించబడిన స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజీ, శ్రీనగర్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. బి. ప్రతిభ (467/470), పి. శ్రావ్య (467/470), పి.యల్. శరత్ చంద్ర (467/470), జి. గణేష్ (467/470), కె. గాయత్రి తన్విష (466/470), డి. అఖిల్ (466/470), సి.హెచ్. హాసిని (466/470), జి. ధనుష్ కుమార్ (466/470), జి. అనీష్ రెడ్డి (466/470), షేక్ మహమ్మద్ ఆసిన్ (466/470), బి. విశాలాక్షి (466/470) మార్కులు సాధించారు. 460 పైగా 36 మంది, 450 పైగా 57 మంది, 400 పైగా 93 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం విశేషం.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వై. అక్షిత (992/1000), ఎ. భానుతేజ (989/1000), సి.హెచ్.వి. సాయి పవన్ (989/1000), సి.హెచ్. గాయత్రి (987/1000), సి.హెచ్. హిమజ (986/1000) మార్కులు సాధించి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు. ఈ ఫలితాలతో స్టెమ్‌స్పార్క్ విద్యార్థులు విజయానికి చిరునామాగా నిలిచారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విజయమే లక్ష్యంగా కళాశాలను స్థాపించి సామాన్య విద్యార్థులతో కూడా అసామాన్య ఫలితాలను సాధించగలిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో జరిగే ప్రధాన, ఉన్నత, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి భారతీయ ప్రౌద్యోగిక సంస్థలు, జాతీయ సాంకేతిక సంస్థల్లో సీట్లు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధే లక్ష్యంగా నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తూ క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.




# ఇంటర్ ఫలితాల్లో ఆర్జేసి విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో ఖమ్మం ఆర్.జె.సి.విద్యార్థులు వారి సత్తా చాటిప్రభంజనం సృష్టించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్.భానుమతి 975/1000 మార్కులు సాధించగా బైపీసీ మొదటి సంవత్సరం,సీ ఈ సి మొదటి సంవత్సరం విద్యార్థులు సి హెచ్ త్రిష, సి హెచ్ సాహితి లు 414/440, ఎస్.ఆకాష్ 448/500మార్కులు, సి ఈ సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కె.రమ్య900/1000 మార్కులు సాధించారు.కాగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అభినందించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచే లా తమ అధ్యాపక బృందం శిక్షణ ను ఇస్తుందని తెలిపారు.సాదారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించటం తమ ప్రత్యేకత అని తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన తమ విద్యార్థులు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి,ఇన్చార్జి టి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి

**– ఇవే మనమిచ్చే వనజీవి రామయ్య కి నిజమేనా నివాళులు**

**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** పద్మశ్రీ వనజీవి రామయ్య వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఫ్రీడమ్ పార్క్ 53వ డివిజన్ లో డా.కడవెండి వేణుగోపాల్ ప్రముఖ సామాజికవేత్తపర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటడం జరిగినది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాలుష్యం లేని వాతావరణంగా చేయాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు బొడ్ల నారాయణ రావు , పెద్దినేని కృష్ణమూర్తి , ఎర్రగుంట మధుసూదన్ రావు , మాధవరపు సీతారామచంద్రమూర్తి , ఎడ్ల నాగేశ్వరరావు , ఆర్ జె వెంకటేశ్వర్లు , కంది నాగాచారి , కోట రామకృష్ణ
మరియు చిన్నారులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు వేయడం జరిగినది .





# బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం

- **హెచ్.పి.వి. వ్యాక్సినేషన్‌లో ఖమ్మం అగ్రగామి**
- **హెచ్.పి.వి. టీకా తీసుకొని గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దాం**
- **సర్వికల్ క్యాన్సర్ నివారణ వాక్సినేషన్ లో ఖమ్మం ముందంజ**
- **ప్రజారోగ్య రంగంలో మైలురాయి**

**ఖమ్మం, ఏప్రిల్ -12 మన వెలుగు ప్రతినిధి:-**
మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి కారణంగా ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు బాధను అనుభవిస్తున్నాయి. హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తగ్గించే దిశగా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. బాలికల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమర్థ నాయకత్వం, నిరంతర పర్యవేక్షణతో ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి అర్హత కలిగిన బాలికను గుర్తించి, వారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం, ప్రతి దశలో పర్యవేక్షణ జరగడం వల్ల కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే "జిల్లా ఫస్ట్"గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఏప్రిల్ 10 నాటి నివేదిక ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 3,040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా లక్ష్య సాధన దిశగా దృఢంగా అడుగులుపడుతున్నాయి. ఒకే రోజులో 33 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది కృషిని ప్రతిబింబిస్తోంది. ప్రతి బాలిక ఆరోగ్య భద్రత కోసం పనిచేసిన సమిష్టి కృషి. హెచ్.పి.వి. వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మాత్రమే కాకుండా మరికొన్ని ప్రమాదకర క్యాన్సర్లు కూడా తగ్గుతాయి. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను మాత్రమే కాకుండా అనల్, వజైనల్, గొంతు క్యాన్సర్ వంటి సుమారు ఆరు రకాల క్యాన్సర్లు నుంచి రక్షణ పొందవచ్చు. చిన్న వయస్సు (14–15 ఏళ్లలో)లోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల శరీరంలో బలమైన యాంటీబాడీలు ఏర్పడి దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి లభిస్తుంది. దీని వల్ల భవిష్యత్‌లో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్న నేపథ్యంలో, ఇది పూర్తిగా సురక్షితమైనదని వైద్యపరంగా నిరూపితమైంది.

ఈ విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఉన్న సందేహాలను తొలగిస్తూ తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫలితంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ఆసక్తి చూపించారు. ఈ విశ్వాసమే ఈ కార్యక్రమ విజయానికి బలమైన పునాది అయింది. వ్యాక్సినేషన్ ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యాక్సిన్ తీసుకునే ముందు భోజనం చేయడం తప్పనిసరి చేయడం, తల్లిదండ్రుల సమక్షంలోనే వ్యాక్సిన్ ఇవ్వడం వంటి నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అలాగే అర్హత ప్రమాణాలను స్పష్టంగా తెలియజేసి, అనర్హులకు వ్యాక్సిన్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విధమైన కట్టుదిట్టమైన నియమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి. ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో, 24 గంటల వైద్య కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు కూడా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ సేవలను పొందగలుగుతున్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించడం సాధ్యమవుతోంది. ఖమ్మం జిల్లా ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. "నివారణ చికిత్స కంటే మిన్న" అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం జిల్లా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. బాలికల ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి నమ్మకాన్ని, భరోసాను అందిస్తోంది. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.



# మాట నిలబెట్టుకున్న కందాళ

*: ఆలయ నిర్మాణానికి రూ. 50 వేల ఆర్థిక సాయం*

**కూసుమంచి మన వెలుగు ప్రతినిధి :** పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. కూసుమంచి మండలం లింగారంతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గన్యతండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మరియు మేరమ్మ యాడి ఆలయాలకు ఆయన ఆర్థిక తోడ్పాటును అందించారు. గతంలో తండా పర్యటనకు వచ్చిన సమయంలో ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని ఇచ్చిన హామీ మేరకు, ఈరోజు 50,000 రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, డిసిసిబి మాజీ డైరెక్టర ఇంటూరి శేఖర్,మల్లీడి వెంకన్న బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ, శేషగిరి,బారి మాల్సూర్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్,సైదుబాబు,మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కన రాందాస్,కిషన్ రామూర్తి, శ్రీను, మంగ్య, వీరన్న, మహేందర్,బాలాజీ ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్‌లో గ్లోబల్స్ జేవీఆర్ జెండా...

## రాష్ట్ర స్థాయిలో మెరుపులు


Gana shyam
459/470 Jr MPC


Veeraboina Lohitha
447/470 Jr MPC


Md.Asma Shagufta
417/440 Jr BiPC


Md.Adnan
404/440jr BiPC


VACHEPALLI
BHAVANA 968/1000

**కూసుమంచి, మన వెలుగు ప్రతినిధి:**
ఇంటర్ ఫలితాలలో గ్లోబల్స్ జేవీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. రాష్ట్ర స్థాయి మార్కులతో మెరిసి, నియోజకవర్గంలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుని సంచలనం సృష్టించారు. తొలి సంవత్సరంలోనే ఈ స్థాయి ఫలితాలు సాధించడం విశేషంగా మారింది.

జూనియర్ ఇంటర్‌లో 85 శాతం ఉత్తీర్ణత సాధించి కళాశాల విజయదుంధుభి మోగించింది. ఎంపీసీ విభాగంలో వనం పూజిత 470లో 466 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానాన్ని దక్కించుకోవడంతో పాటు రాష్ట్ర స్థాయిలో జిల్లా టాప్-10లో చోటు సంపాదించింది. దేగల గణశ్యామ్ 459, వీరబోయిన లోహిత 447 మార్కులతో ప్రతిభ చాటగా, బైపీసీలో ఎండీ అస్మా షాగుప్తా 417, ఎండీ అద్నాన్ 404 మార్కులు సాధించారు.

సీనియర్ ఇంటర్‌లోనూ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఎంపీసీ విభాగంలో చింతలపాటి కార్తీక్ 970, వాచేపల్లి భావన 968 మార్కులతో రాణించారు. సెకండ్ ఇయర్‌లో 87 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం.

ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ... బాధ్యతలు స్వీకరించిన మొదటి ఏడాదిలోనే రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అ న ు భ వ జ్ఞు లై న అధ్యాపకులతో కార్పొరేట్ స్థాయి విద్యను పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. కళాశాలను విశ్వసించి ఆదరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే జోరును కొనసాగిస్తూ మరిన్ని విజయాలు సాధిస్తామని స్పష్టం చేశారు.




Chintalapati kartheek
970/1000

# పువ్వాడ నగర్ లో ఘనంగా అబ్దుల్ జలీల్, అబ్దుల్ జమిల్ హాఖిఖా వేడుక.

**- చిన్నారులను ఆశీర్వదించిన సిటీ సెంట్రల్ లైబ్రరీ మాజీ చైర్మన్, పువ్వాడ నగర్ గ్రామ ఇంచార్జి మహమ్మద్ అశ్రీఫ్, గ్రామ సర్పంచ్ సిద్దిక్ సాహెబ్**

**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి రఘునాథపాలెం:** మండల కేంద్రంలోని పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన షేక్ మైబూబ్ అలీ మనుమల్లు అబ్దుల్ జలీల్, అబ్దుల్ జమిల్ హాఖిఖా వేడుక అట్ట హాసంగా జరిగింది.. జిల్లా కాంగ్రెస్ నాయకులు, పువ్వాడ నగర్ గ్రామ ఇంచార్జ్, సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మెన్ మహమ్మద్ అశ్రిఫ్, గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్, ఉపసర్పంచ్ రాణి, వార్డ్ సభ్యులు, హాజరై చిన్నారులనుఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ విజయశాంతికు కృతజ్ఞతలు

**- తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారిణి.డాక్టర్ షర్మిళ సంపత్..**

**మన వెలుగు ప్రతినిధి :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ శాసన మండలిలో ఎమ్మెల్సీ విజయశాంతి ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యం ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన యావత్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు వరం లాంటిదని, అందుకు తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియ ఉద్యమ కారిణి డాక్టర్ షర్మిళ సంపత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారిణి డాక్టర్ షర్మిళ సంపత్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి...ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీల స్కీం లో భాగంగా ఆరవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమ కారులకు 250 చదరపు గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, 25వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్సీ విజయశాంతి డిమాండ్ చేయడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడినట్లేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నేటికి అధికారంలోకి వచ్చాక కూడా ఇంతవరకు వాగ్దానాలు నెరవేర్చకపోవడం బాధాకరమని చెప్పడం కూడ ఉద్యమకారుల కోసం తమ వాణిని వినిపించడం తమ ఉద్యమకారుల అదృష్టమేనన్నారు.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు కానీ ఉద్యమ కారుల సంక్షేమం అంశంలో ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని విజయశాంతి గళం విప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# పువ్వాడ నగర్ లో ఘనంగా చిన్నారుల హాఖిఖా వేడుక

**– చిన్నారులను ఆశీర్వదించిన సి.ఐ. ఉస్మాన్ షరీఫ్**

**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి :** రఘునాథపాలెం: మండల కేంద్రంలోని పువ్వాడనగర్ గ్రామానికి చెందిన షేక్ మైబూబ్ అలీ మనుమల్లు అబ్దుల్ జలీల్, అబ్దుల్ జమీల్ ల హాఖిఖా వేడుక పువ్వాడ నగర్ మస్జిద్ ఏ అబ్బాస్ ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగింది.. రఘునాథపాలెం మండల సీఐ ఉస్మాన్ షరీఫ్, ఎస్ ఐ, గ్రామ ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.



# అన్నం ఫౌండేషన్' సేవలు ప్రశంసనీయం

**- భరత్ వర్ధంతి సందర్భంగా అన్నదానం..**

**- బాగం హేమంతరావు, జానిమియా.**







**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** అన్నం సేవా ఫౌండేషన్' సేవలు ప్రశంసనీయమని అభాగ్యుల పట్ల వారు చూపిస్తున్న ఆదరణ, ప్రేమ మరువలేనివని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మానవతను పెంపొందించే రీతిలో అనాథశరణాలయంలో సేవలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ కుమారుడు పగడాల భరత్ రెండవ వర్ధంతి సందర్భంగా అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని హేమంతరావు ప్రారంభించారు. ఈసందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ భరత్ ఉత్తమ ఆశయాలతో జీవించాడని యుక్త వయస్సులోనే సమాజం పట్ల అవగాహన పెంచుకుని అందుకు అనుగుణంగా ప్రగతిశీల భావాలతో ముందుకు సాగాడన్నారు. దురదృష్టవశాత్తు భరత్ మరణించాడని భరత్ మరణం ఆయన కుటుంబానికే గాక కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులు వర్ధంతి సందర్భంగా అనాథ శరణాలయంలో అన్నదానం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ఏ దిక్కు మొక్కు లేని మతి స్థిమితం కూడా సరిగ్గా లేని వారికి అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నారని ఇది గొప్ప సేవా గుణమన్నారు. అనాథలకు, అభాగ్యులకు ప్రభుత్వం నుంచి సహయం అందేవిధంగా కృషి చేస్తామని హేమంతరావు తెలిపారు. అన్నం ఫౌండేషన్కు సిపిఐ అన్ని విధాలా సహకరిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి -ఎస్కె జానిమియా, భరత్ కుటుంబ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, సువర్ణ, అవినాష్, విజయశ్రీ, సిపిఐ నాయకులు వరదా నర్సింహారావు, చింతల రమేష్, రావుల హన్మంతరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత ఫలితాలతో

# గ్లోబల్స్ జేవీఆర్ అరంగేట్రం



**- ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన గ్లోబల్స్ జేవీఆర్ కళాశాల.**

**- జూనియర్ ఇంటర్ లో రాష్ట్ర స్థాయి మార్కులు.**

**- మండలంలో మొదటి స్థానం కైవసం.**

**- ఆదరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.**

**-గ్లోబల్స్ జేవీఆర్ కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్**

**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి :** కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్స్ జేవీఆర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సత్తాచాటారు. నియోజకవర్గ లో మొదటి స్థానంలో నిలిచి విజయకేతనం ఎగరవేశారు. జూనియర్ ఇంటర్ లో 85శాతం ఉత్తీర్ణతతో విజయ దుంధుబి మోగించించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో వనం పూజిత 470 మార్కులకు గాను 466 సాధించి మండలంలో మొదటి స్థానం కైవసం చేసుకుంది.రాష్ట్ర స్థాయిలో, జిల్లాలోని మొదటి పది స్థానాల్లో నిలిచింది. కళాశాలకు చెందిన దేగల గన శ్యామ్ 459/470, వీరబోయిన లోహిత 447/470, బైపీసీలో ఎండీ అస్మా షాగుప్తా 417/440, ఎండీ అద్నాన్ 404/440 మార్కుల సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో చింతలపాటి కార్తీక్ 970/1000, వాచేపల్లి భావన 968/1000 మార్కులు సాధించారు.సెకండ్ ఇయర్ 87 శాతం ఉత్తీరణ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాడెంట్ ఎండీ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. కళాశాల నిర్వహణ బాధ్యతలు స్వీకరించిన మొదటి సంవత్సరంలో అత్యాద్భుత ఫలితాలు సాధించడండంతో పాటు రాష్ట్ర స్థాయిలో నిలవడం ఆనందంగా ఉందన్నారు. కార్పొరేట్ కళాశాలలో పనిచేసిన అధ్యాపకులు తీసుకొచ్చి కళాశాలలోని పేద,మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. కళాశాలను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే ఒరవడితో మున్ముందు మంచి ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో సర్వజ్ఞ ప్రభంజనం



**ఖమ్మం, మన వెలుగు ప్రతినిధి :** ఇంటర్ ఫలితాల్లో సర్వజ్ఞ ప్రభంజనం సృష్టించిందని యాజమాన్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఈ విజయంలో రాష్ట్ర స్థాయిలోని అత్యున్నత స్థాయి గల అధ్యాపక బృందం,
, ఆహ్లాదకరమైన కళాశాల వాతావరణం, నిరంతర పర్యవేక్షణ మరియు పరిమిత సంఖ్యలో విద్యార్థులు అని తెలిపారు. ఈ రోజు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఇంటర్ స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో సర్వజ్ఞ కళాశాల విద్యార్థులు నిలిచారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర స్థాయి మార్కులను సాధించిన సర్వజ్ఞ జూనియర్ కాలేజీ. ఐఐటి, జె.ఇ.ఇ ,నీట్ లలో సీట్లు సాధనే ధ్యేయంగా స్థాపించిన సర్వజ్ఞ జూనియర్ కాలేజీ నందు, అతి తక్కువ సమయం ఇచ్చి పరీక్షలకు సన్నద్ధం చేసినప్పటికీ, విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ , డైరెక్టర్ నీలిమ , అకడమిక్ డీన్ , ఫిజిక్స్ అధ్యాపకులు జనార్ధన్ , విద్యార్థులను కళాశాల ప్రాంగణంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, "ఈ విజయం సర్వజ్ఞకు తొలి అడుగు అని, ఈ విజయనికి కారణం రాష్ట్ర స్థాయిలోని అత్యున్నత స్థాయి గల అధ్యాపక బృందం, మరియు , ఆహ్లాదకరమైన కళాశాల వాతావరణం, నిరంతర పర్యవేక్షణ మరియు పరిమిత సంఖ్యలో విద్యార్థులు అని తెలిపారు. రానున్న రోజుల్లో ఐఐటి, జె.ఇ.ఇ ,నీట్- లలో కూడా విజయాలు సాధించగలమని" తెలిపారు. ఫలితాల వివరాలు: ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఎం.పి.సి విభాగం): వై. వెన్నెల : 468/470, ఎస్ . సాయి మణికంట 467/470, బి. తరుణ్ : 467/470, వై. అనితర : 467/470,
జి. అనన్య వెంకట్ : 466/470, జి. జ్ఞాన దీప్తి : 466/470, వై. గీత మాధురి : 466/470, పి. ఆదిత్య : 464/470,
బి. హశ్వంత్ : 463/470, ఎ. భవ్య : 463/470, ఆర్. సాయి తేజ: 463/470,
మరెందరో విద్యార్థులు 460 కి పైగా మార్కులు సాధించారు.
ఇంటర్ ప్రథమ సంవత్సరం (బి.పి.సి విభాగం):
ఐ. సాయి విశ్వనద్ : 437/440, జ్ఞాన ప్రసూనంబ : 435/440, ఎన్. అభినందిత : 434 / 440, బి. అశ్విత: 433/440
మరెందరో విద్యార్థులు 400 కి పైగా మార్కులు సాధించారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని యాజమాన్యం అభినందించారు.

## ఇంటర్ పరీక్షా ఫలితాల్లో

# 'హార్వెస్ట్' విద్యార్థుల విజయ భేరి



**ఖమ్మం, మన వెలుగు ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో తమ విద్యార్థినీ విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించినట్టు 'హార్వెస్ట్' జూనియర్ కళాశాల యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికిగానూ తమ కళాశాల నుండి ప్రథమ సంవత్సర విద్యార్థులు 282 మంది మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు 129 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. ఇంటర్ ప్రథమ సం॥ ఫలితాల్లో తమ విద్యార్థి ఎం.పి.సి గ్రూపు నుండి బి. నీరజ్ 467, ఎస్.కె. లాల్బి 467, బి. సాత్వికప్రియ 466, ఎమ్. సాయిదుర్గ 466, ఎస్.కె. మనా తస్వీర్ 465, ఎ. అక్షయ్ 465, టి.బి. నరసింహ 465, బి. కార్తికారెడ్డి 464, ఒ. రిషిలక్ష్మణ్ 464, ఎమ్. రేవంత్ కుమార్ 464, ఎ.కుమార్ నాయక్ 464, టి. హారిక 464, కె. తనుష్క 464, మార్కులు సాధించినట్లు వారు వివరించారు. మొదటి సం. ఎం.పి.సి గ్రూపులో గణితం 1ఎ లో - 36 మంది, గణితం 1బిలో - 55 మంది, భౌతిక శాస్త్రంలో - 112 మంది, రసాయన శాస్త్రంలో - 75 మంది వందశాతం మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా తమ ద్వితీయ సంవత్సర విదార్థులు ఎం.పి.సి గ్రూపు నుండి కె. రుచిత 993 మార్కులు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎ.యామిని 992, ఎ.శ్రీకళ 991, జి. కౌసల్య 989, వి.కీర్తిరెడ్డి 988, జి.ప్రణతి 987, జి.శ్రావణ్ కుమార్ 986, ఎన్. సిరిసాన్వి 985, షేక్ మహబూబ్ పాషా 985, వై. యశ్వంత్ 984, పి. సంజయ్ రామస్వామి 984, జి. నమిత్ 982, జి. యశ్మిత 982, పి.జె. రాఘవ చౌదరి 982 మార్కులతో ఎం.పి.సి గ్రూపు నుండి అత్యున్నత మార్కులు సాధించినట్లు వారు వివరించారు. ద్వితీయ సం॥లో తమ విద్యార్థినీ, విద్యార్థులు గణితం 2ఎ లో -
33 మంది, గణితం 2బి లో - 34 మంది, వందశాతం మార్కులు, భౌతిక శాస్త్రంలో - 39 మంది వందశాతం మార్కులు,
రసాయన శాస్త్రంలో - 33 మంది వందశాతం మార్కులు సాధించారన్నారు.
తమ కళాశాల నుండి ఇంటర్ మొదటి సంవత్సరం ఎమ్.పి.సి గ్రూప్ నుండి పరీక్ష రాసిన విద్యార్థినీ విద్యార్థులలో
460 మార్కులకు పైగా సాధించినటువంటి వారు 27 మంది విద్యార్థినీ విద్యార్థులు, అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం ఎమ్.పి.సి గ్రూప్ నుండి పరీక్ష రాసిన విద్యార్థినీ విద్యార్థులలో 900 మార్కులకు పైగా సాధించినటువంటి వారు 69 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండటం హర్షనీయమన్నారు.
ఆదివారం కళాశాల ఆవరణలో 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాడెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్
ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థినీ విద్యార్థులను అభినందించి, భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.
ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జిను, అధ్యాపక బృందాన్ని వారు అభినందించారు.

# 24 ఏళ్ల విరామానికి ముగింపు... మొదటి ప్రయత్నంలోనే ఇంటర్ పాస్

*- భర్త ప్రోత్సాహంతో విజయగాథ రాసుకున్న స్వాతి*



**ఖమ్మం రూరల్ మన వెలుగు ప్రతినిధి:** జీవితంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని స్వాతి నిరూపించారు. 24 సంవత్సరాల విరామం తర్వాత ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి, మొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణత సాధించి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. పాల్వంచకు చెందిన స్వాతి, 2002లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సమయంలో వివాహం కావడంతో చదువు మధ్యలోనే ఆగిపోయింది. అనంతరం కుటుంబ బాధ్యతలు, భర్త ఉద్యోగ బదిలీలు, పిల్లల సంరక్షణ వంటి కారణాలతో విద్యను కొనసాగించే అవకాశం దూరమైంది. అయినప్పటికీ చదువు మీద ఆసక్తిని ఆమె ఎప్పటికీ కోల్పోలేదు.స్వాతి భర్త తిరుమణి రవికుమార్ ప్రస్తుతం ఖమ్మంలో ట్రాఫిక్ ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్నారు. భార్య చదువు పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించిన ఆయన, మళ్లీ చదువు కొనసాగించాలని ప్రోత్సహించారు. ఆయన సహకారంతో స్వాతి 2026లో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరై, మొదటి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ, "24 ఏళ్లుగా నా కలగా మిగిలిపోయిన చదువును ఇప్పుడు పూర్తిచేయగలిగాను. ఇది నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. నా లాంటి పరిస్థితుల్లో చదువు ఆపేసిన ప్రతి మహిళ కూడా తిరిగి ప్రారంభించి తమ లక్ష్యాలను సాధించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.స్వాతి సాధించిన ఈ విజయం మహిళలకు ధైర్యం, ఆత్మవిశ్వాసం కలిగించే ప్రేరణగా నిలుస్తోంది.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు

**-- తుమ్మల యుగంధర్**



**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన అన్ని విద్యార్థులకు తుమ్మల యుగంధర్ గారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల, సమయపాలనతో సాధించిన ఈ విజయము మీ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలక పాత్ర పోషించిందని ఆయన అభినందించారు. పరీక్షల్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థి మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.అలాగే, ఆశించిన ఫలితాలు రాని విద్యార్థులు నిరుత్సాహ పడకుండా మరింత కృషి చేసి భవిష్యత్తులో విజయాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని తుమ్మల యుగంధర్ గారు ఆకాంక్షించారు.

# ఇంటర్ ఫలితాలలో మరోసారి సాహితీ అద్భుత విజయం




**ఖమ్మం, మన వెలుగు ప్రతినిధి :** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ఫలితాలలో సాహితీ జూనియర్ కాలేజి, ఖమ్మం మరోసారి అద్భుత విజయాన్ని సాధించింది. ఈ సంవత్సరం సాహితీ కాలేజి విద్యార్థులు అన్ని గ్రూపులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష ఫలితాలు నమోదు చేసారు. మా కాలేజీ విద్యార్థులు ప్రతి విభాగంలోనూ మంచి ఫలితాలు సాధించడం, మా బోధనా విధానం, అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు క్రమశిక్షణకు నిదర్శనం. జూనియర్ ఎంపిసి లో 470 మార్కులకు గాను కె.సుమశ్రీ 464, బిపి సి లో 440 మార్కులకు గాను ఎ.నీతుశ్రీ 432, సి ఇ సి లో 500 మార్కులకు గాను ఎస్ కె.సుహాన 464,హెచ్ .ఇ.సి లో 500 మార్కులకు గాను జి.హర్షిత 453, ఎం .ఇ.సి 500 మార్కులకు గాను టి. అభిరామ్ 442,సీనియర్ ఎంపిసి లో 1000 మార్కులకు గాను కె. జాగృతి 957, బిపి సి లో 1000 మార్కులకు గానుప్రసన్న 990, సి.ఇ.సి లో 1000 మార్కులకు గాను బి.అనూష 921, హెచ్.ఇ.సిలో 1000 మార్కులకుగాను కె.జెస్సిక 744. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఢ డైరెక్టర్ కె. వెంకన్న మాట్లాడుతూ " విద్యార్థులకృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం వల్లె ఈ విజయాన్ని సాధించాగాలిగాము.భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత ఫలితాలు సాధించడానికి కృషి చేస్తాము" అని తెలిపారు.అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు కళాశాల ఛైర్మన్ కె. నాగేశ్వరరావు, సెక్రెటరీ ఢ కరస్పాండెంట్వై..శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఢ డైరెక్టర్ ఖ. వెంకన్న, డైరెక్టర్ ఎన్. తిరుపత్తయ్య అధ్యాపక, అధ్యాపకేతర బృందం హృదయపూర్వకంగా అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజి విద్యార్థుల సంచలన ఫలితాలు

**ఖమ్మం , మన వెలుగు ప్రతినిధి :** స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో విజయ పరంపరను కొనసాగిస్తూ అత్యద్భుత ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులతో విజయ ధుందుబి మ్రోగించారు. ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ కళాశాలలో సీట్ల సాధనే లక్ష్యంగా స్థాపించిన స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ నందు ఇంటర్ జూనియర్ ఫలితాలలో విద్యార్థులు 1) బి. ప్రతిభ (467/470), 2) పి. శ్రావ్య (467/470), 3) పి.యల్. శరత్ చంద్ర (467/470), 4) జి.గణేష్ (467/470), 5) కె.గాయత్రి తన్విష (466/470), 6) డి. అఖిల్ (466/470), 7) సి.హెచ్. హాసిని (466/470), 8) జి.ధనుష్ కుమార్ (466/470), 9) జి. అనీష్ రెడ్డి (466/470), 10) షేక్ మహమ్మద్ ఆసిన్ (466/470), 11) బి. విశాలాక్షి (466/470) మార్కులు సాధించి 460 పైగా 36, 450 పైగా 57 మరియు 400 పైగా 93 విద్యార్థులు తిరుగులేని ఫలితాలతో విజయధుంధుభి మ్రోగించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో 1) వై.అక్షిత (992/1000), 2) ఎ.భానుతేజ (989/1000), 3) సి.హెచ్.వి.సాయి పవన్ (989/1000), 4) సి.హెచ్.గాయత్రి (987/1000), 5) సి.హెచ్. హిమజ (986/1000) మార్కులు సాధించి విజయానికి చిరునామాగా నిలిచిన స్టెమ్స్పార్క్ విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృదం అభినందించి ఆశీర్వదించింది. ఈ అభినందన కార్యక్రమములో కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ "పోటీ పరీక్షలలో విజయమే లక్ష్యంగా" కళాశాలను స్థాపించి సామాన్య విద్యార్థులతో కూడా అసామాన్య ఫలితాలను సాధించగలిగేలా కృషి చేస్తున్నామని, వారికి భవిష్యత్తులో జరగబోయే మెయిన్స్, అడ్వాన్స్, యం.సెట్. వంటి పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరచి, ఐ.ఐ.టి., యన్.ఐ.టి. సీట్లను సాధించి తల్లిదండ్రుల ఆశయాలను సాధించడానికి స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ ప్రణాళిక బద్దంగా విద్యాబోధన చేస్తుందని తెలియజేస్తూ అత్యుత్తమ మార్కులు సాధించి అది ఉత్తీర్ణులైన విద్యార్థులందరికి అభినందనలు తెలియజేసారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభ కనబరచిన స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ విద్యార్థులను అభినందించి ఉత్తమ ఫలితాలతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా ఉంటూ విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను అభినందిచారు.